తుంగ

'కథానిక' రావూరి చంద్రమౌళి

నిండా బురద మరక లున్న చొక్కాను ఎడిచేసి తొక్కెటలోని నీళ్ళనువర్తిస్తై నుండి బుడబుడా పోసుకున్నాడు రామస్వామి. ఒళ్ళంతా తడిసి ...ఆ రాత్రి ...దెబ్బల్లో... మంచులో తడుస్తున్న పువ్వుల పీలత్యే దరుసు.

"సిత్యా" అని లత్తిమిగ్గుల్ పిలిచాడు.

ఆమె లేదు.

వంట గదిలోనుండి పొగమాత్రం చిక్కగా చిమ్ముకొస్తోంది.

'రోసు వంట చేస్తున్నట్టుంది' అను కుని నీళ్ళ కారుతున్న ఒంటితో రెండు మూకు ఎదిని పందిరి కొయ్యపై ఉన్న పంచె వెందుకుని ఒంటిని తుడుచుకున్నాడు.

పాడి దోతి చుట్టుకుని వచ్చి వాకిట్లో ఉన్న సుంకర మొంచాన్ని వల్లుకుని చుట్టూ చూశాడు మామాలూగా. దెబ్బల్లో తడుస్తూ ఆవు ఎదాడకు పిలిస్తోంది. ప్రక్కన పిడకల గుచ్చె .. పనం ఖాళీ బోయుండింది. ఆ ప్రక్కన జాలి. అటు ప్రక్కన కొట్టంలో నెమరు వేసుకుంటూ మూడు దున్నపోతులు. అక్కడేలను ఇంతకు ముందే తెచ్చి పెట్టిన నాగలి...కర్రు. దానికి ఇంకా తడి ఆరని బురద ... సూదిరిస్తైకి చూశాడు. చొప్పు బిగిపస్తోంది.

ఎట్టి ఆ రోజు తను చేసిన పనంతా జ్ఞాపకం మొచ్చింది రామస్వామికి. మొల కెత్తిన విత్తనాలను దున్నిన పొలంలో నాటడం ... ఎళ్ళి వాటిని పూడ్చి ...దేవు పొరాల్సిన నీటి కాల్వలను సక్రమంగా చెక్కి తనూ, పాలేరు యాకయ్య ... పొద్దంతా ఒకటే పని.

ఎలాగైతేనేం. విత్తనాలు పడ్డాయి. ఇక వానలు కురిసి ...కాల్వలు సక్రమంగా పారితే తప్పకుండా సమ్మి నిండుతుంది. వాలుగ్గింజలను, అమ్ముకోవచ్చు కూడా.

సైన ఆకాశం నిర్మలంగా ఉంది. పసి పిట్ట ముసలంలా.

నిన్నా ఇంతే. రాత్రి నిర్మలంగా ఉన్న ఆకాశం నడిజామువరకు నల్లగా మేఘాలను కప్పుకుని సముద్రంలా ఉప్పొంగింది. దూరి నుండి ఏళ్ళే. రాత్రియాదానికి ఆరుబయట పేసుకున్న పంచలన్నిటిని గుగలా లోపలికి తీసుకుపోలు...సలుపుల వానా ... లోపల కుమ్ముకోవలి పడిలాంటి ఉక్కపోతలో ఉడికిపోతూ — నిద్రే పట్టలేదు. సైగా గాలి కూడా. గాలికి దీపాలన్నీ ఆరిపోయేలు.

ఇంటినిండంతా చీకటి. కళ్ళు నిద్రను పోగొట్టుకుని నిస్సాల్లా అయిపుండం పండు లాంటే ఎదుట కిటికీలో నుండి ఎర్రగా తెల్పవారింది కోడికూతలతో పెళ్ళిపోలూడు టలు నాగలిని భుజాన వేసుకొని.

మళ్ళీ ఈ రోజు పొలంలో—

పార్వతి వచ్చింది రామస్వామి బస్కరకు చేంతో ముంతలతో. ముంతలో నుండి గంజను మరో ముంతలోకి పొస్తూ— "అయ్యగారా లైనర్కోనా" అంది.

"ఆఁ"

"నీళ్ళు పెట్టాండ్లా."

"పెట్టాలె. కాల్వలు తవుం."

యిగ తేలుచ్చింది గట్టు కింది పొలానికు పోరా" అంది ముంతనందిస్తూ.

పూరా ... పోవాలె ... యిద్యాల లటు పోలుచ్చిన రాంగ ... మూడగంటే నుండి గుచేలు నున్నది" గడప దాగులున్నాడు పాడ వినినా ... లకలిగా.

'ఎందుకు?"

దాగేసాడు చటుక్కున ఆగి ... ఆమె ఉళ్ళి. గడ్డ నందించింది. కనుక్కున బుక్క నిండా కొరుకుచ్చి కసిపిసి నము లలా "తుంగ" అన్నాడు.

వెన్నెల్లో రామస్వామి తంసైన తెల్ల వెండ్రుకలు. బంగారు పోగుల్లా మెరుస్తూ న్నాయి.

"తుంగ వెమ్మనే కదా దున్నేసిండ్లు. రొండు వారా లైంది ... మళ్ళెక్కడిది."

"గదే నాకూ పరేషాన్గ ఉన్నది. మొన్న మొన్ననే దున్నిన శుల్కంగా. మళ్ల లోపల ఎక్కడ దాని వేరు మిగిలిపోయిందో గబగబ పెరుక్కచ్చింది. యిద్దాడు చూశ్తే యిది దున్నిందా దున్నిందా అని అనుమాన మస్తాంది. తుంగ అంటే. పీకేస్తే ఒక్క వేరుకూడా లేకుండా పీకెయ్యాలి. లేకుంటే రవ్వంత నిప్పు అడివినంతా కాల్చేసినట్టు కన్ను మూసి తెరిచేలోపల పొలం పొలమంతా నిండిపోతది." మళ్ళీ గిడక లాగడంలో మునిగిపోయాడు.

"మరి రేపాడ యిత్తనాలు పడవా."

"ఎట్ల పడ్తయి. ఆడ యాకనింటి కాడ నేమె పండే పోసిన యిత్తనాలు రడ్యా నున్నయి. రేపంతా నాకా తుంగను దున్నేసుడులోనే సరిపోతది." మంత భారీ ఇంది.

కంచు తెంబులో నీళ్ళందించింది పార్వతి.

గటగటా లాగి మూతి కడుక్కున్నాడు.

బయట ఎక్కడినుంచో కుక్కలు పోట్లాడుకుంటున్న చప్పుడు వినిపించింది.

"రాము సంగతేమైనట్టు. యిప్పాల వాని దెబ్బెక్ పరీక్షలు తెల్సినట్టున్నట్టుగా వాడు"

"ఆఁ..."

"పడ్తాన్నడు."

"తోడత."

"సిం జేత్తాండు. పాసైంద."

"..."

"పిసైనట."

"....." పార్వతమ్మ తలంచుకుంది.

"పల్లా ఫేలైంటటనా."

"... ..."బాసన్నట్టు తలూపింది.

"మరి లోపట పాయ్యల పండేంజేత్తాడు. రమ్మను గాడ్డి కొడ్కును."

"భయపడ్తాండు వాడు."

"దేనికీ భయం. దున్నపోతు లెక్క తిని బంగారమోల్గె పడుపుకోరా అంటే వీడు బలిసి గిట్ల బండరాయోల్గె తయారైండు. యిప్పటికే మూడుసార్లు అన్పి. యింకెన్ని సార్లకు పాసైతడట గాడ్డి కొడ్కు. అతే ... దేసే పడుపురాక గీ మట్టిల గొడ్డోల్గె పనిజేస్కుంట బతుకుతాన. మీరన్న సక్కగ పడుపుకొని బాగుపడండిరా అని గిడ్డి తినుకుంటు పదివిత్తాంటే వీనితోం లోగిం బట్టిందే—పీ పీ—"

"... .." పార్వతమ్మ విళ్ళబ్ధిగానే నిలబడ్డది.

"కూడు తిన్నదా వీడు."

"ఆఁ ..."

"ఆఁ... తింటడు, తింటడు. సిగ్గు లేదు శరంలేదు. తిండికేమో బండ. పనికేమో మొండి... ఆ పెద్ద గడ్డికొడుకేడి—"

"లేడు, యాంత రాలేదింటే."

"యింటి కెందు కొస్తడే వాడు. ఇంతకుముందే యిన్న వాని సంగతి. వాన్ని స్యాటకు పంపిస్తి పడుపుకోమ్మని గాస మంతా పంపిస్తే పడా పడుపుకోకపాయె. యింటర్మీడియట్ ఫేల్తె ఆడి నుంచి ఉడాయించే. ఆరే నాక్కి యిగ సెల, ఊరికొచ్చి పడుపుకో అంటే— యీడ ముష్టూలటలా తిని ఊళ్లో రాజకీయాలు మాట్లాడుకుంట వాడూ పడుపు కెగ వాడు పెట్టపెట్టె యిద్యాలేస్తైంటే యిన్నవా ... గడ్డికొడుకు. పంపిడు మంచి దొమ్మరోల్ల పోరిని ఎంకేస్కాని స్యాటల సమ్మాట్లల్ల కూలబడ్డటు పర్సిమ్మనికి. వీనికి ఇరవై ఏండ్లు రాలేదు. యిప్పుడే ఆడ సూశాక్ కావల్సిన్దిది...అరెరె...గాడ్డులు ఎట్ల తయారైండ్లు. ఎంతో మంచిగ పదివిత్యా ల్నుకున్నో అంత జర్కతే తక్కువ ముందా కొడ్కులు తయారైండ్లు ... నా పాలంకి తుంగ లెక్క తయారైండ్లు. ఎన్ని చెప్పినా, ఎంత తిట్టినా, ఎన్ని సాట్లు కొట్టినా వీళ్ళు మారరు. ఎన్నిసార్లు పీకినా ఆ తుంగ నాసం కాదు. నేను ఏగ తెలు యా కొడుకుల తో— ఆ తుంగ తో—"

"సాంబడు ఏడ కన్పిస్తిండట".

"హ్యాట్టి ఆటల కోసుడ్డటట—ఆ దొమ్మనిదాన్ని పల్ల యింట్ల దిపి పీడు సైకి లెక్కి రావద్దా... వస్తడిగ. వాడు రాంగనే కూడా పెట్టేదాన్కి తయారు చెయ్యి...తల్లివినాదె.పీ పీ...యింగిపోయిన్నే వీళ్ళతోటి. వీళ్ళకేం చేయాల్నో తెలుస్త లేదు. . ."

పార్వతి వంగి నేల మీద ఉన్న ముంతను తీసుకుంది.

వెన్నెలలో రామస్వామి ముఖం తెల్లగా . . . అతని ఒంటిలోని రక్తాన్నంతా తీసేసి సరాల్లోకి పాలనెక్కించినట్టు పాలిపోయి బలహీనంగా కనిపించింది.

"కండ్లు ఎట్లున్నయి. మండు తా నయా. పాలు పోసుకుంటవా" అంది.

"ఏమున్ది. నిద్రే లేక కండ్లా, ఈ కొడుకులు చేయబట్టి మనసూ మండు తాంది. . . నేనే ఒట్టి పీచ్చికుక్కనై పోయిన—"నున్నగ గొణుక్కుంట మంచం లోకి ఒరిగి తల కింద చేతులు అనించు కుని అలా ఆకాశంలోకి చూస్తూ ఉండి పోయాడు.

పార్వతమ్మ అలాగే దాసేపు మౌనంగా నిలబడి ముంతనూ, తెంబునూ పట్టు కుని యింట్లోకి వెళ్ళిపోయింది.

తుంగ. . .తుంగ. . . తుంగ.

ఎన్నిసార్లు దున్నినా. . . పీకినా తుంగ మళ్ళీ పెరుక్కొస్తూంది ఇల్లాలేల్లా. కొడుకులు. . . కొడుకులు

ఎన్నిసార్లు తిట్టినా, కొట్టినా. . . చివరికి చిన్నోన్ని, ముంత సగ పెట్టినా పళ్ళు మెటడుతో మొకిన తుంగ మాత్రం పైకి లేదు. పళ్ళు పడుపుకుంటట లేదు.

ఎలా... ఎలా... ఎలా

పెద్ద కొడుకు సాంబనికి యిప్పుడే దొమ్మ రిది కావల్సి వచ్చిందా. . . పీ పీ. వాడ్ని తను ఏం చేయాలనుకున్నాడు. వాడేదైన తాండు—

ఆకాశంలోకి చూచి చూచి అతని కళ్ళు మూతబడ్డాయి.

ఎప్పుడో అరగంట లర్వాత నిద్ర చేప లపై పలాలు అలన్ని ఆవరించింది.

ఏవో కలలు—

బురద. . .బురద

నల్లని బురదలో పచ్చగా నవ్వే తుంగ—

తుంగ గర్వంగా. . . నిక్కి నిలబడ్డ. . .

పొలం నిండా నిండా—

యిటు యిద్దరు కొడుకులూ. . .

అంటలూ ఒంటినిండా బురదలో పని చేస్తున్న తనను చూచి నవ్వుటా—

తను కృంగి పోలున్నాడు... కూలుకుపోతు న్నాడు...బురదలోకి...భూ మి పుండులోకి.

చటుక్కున తెలివి పుట్టింది రామ స్వామికి. కళ్ళు తెరిచాడు.

ఎప్పుడు మూంచు కొచ్చాయో. . . నల్లగా. . . ఏనుగుల్లో మేఘాలు ఆకాశం నిండా. . . నల్లగా టపటపా చినుకులు పడుతున్నాయి.

ఎవరు తెచ్చి కప్పారో-ఒంటిపై దుప్పటి ఉంది.

దుప్పటిని ముమ్మగు తన్ని ముడుచుకు పడుకున్నాడు.

"యిప్పటిదాకా పీడకలోచ్చినట్టా. అయ్య ఎట్ల కొప్పాయిం. తరె సాంబా పాపి మాయినె కష్టపడి ఒక్కో రూపాయి మా కోసం పెట్టి పదివిత్తారంటే ఎందుకు పడుపుకోరురా. ఎంత బాధ పడ్తాంద్రా అయ్య" పార్వతమ్మ మాటలు వినబడు తున్నాయి రామస్వామికి.

సాంబయ్య పల్కినట్టున్నాడు.

ముఖంపై నుండి దుప్పటిని తీసి చూశాడు. చూరు కింద స్టైకిలుంది.

'తను ఇంత తిట్టినా యిన్ని తన కొడు కులు ఆవులాంటి పార్వతమ్మ మాట తిరగటాలా. దూరంవాట్లలో పొగిగిపోయిందా లనుకున్నాడు.

చినుకులు ముదిరినై.

వాన ఉగ్రతపై ఉప్పెనపై పోతుంది. గబగబా లేచి దుప్పటిని భుజానేసుకుని మంచాన్ని పట్టుకొని ఇంట్లోకి పరుగెత్తాడు.

ఇంట్లో ఇంతా చీకటి.

పార్వతమ్మ ఏదో అంటోంది. గంప కింది కోళ్ళు ఏకధాటిగా అరుస్తున్నాయి. బర్రెలు టూడ ఎందుకో రంకెలేస్తోంది

వాన భీకరంగా రంస్తోంది.

సైన ఉరుములు .. ఉరుములు

రామస్వామికి కొడుకులు కనిపించలేదు. గుమ్మి చాటుకు మంచ మేసుకుని ముడుచు కున్నట్టున్నారు. పార్వతమ్మయింకా ఇంట్లో ఏదో సర్దుతూనే ఉంది.

ఇంట్లో అంతా ఉక్కా...ఉక్కా...

బయట వాన...ఇంట్లో ఉక్క.

కుమ్ములో పెట్టిన కందగడ్డలా ఉడికి పోతున్నాడు తను.

చెమట...చెమట...ఒళ్లంతా మంట మంట—

నిన్న కూడా ఇంతే—ఉండి ఉండి వాన మొదలై రాత్రంతా నరకం.

రామస్వామికి నిద్రరావడం లేదు... మళ్ళీ నమస్యలు బూమిరోనుండి కత్తుల్లా పుట్టుకొస్తున్నాయి.

తుంగ...తుంగ—

తుంగలాంటి కొడుకులు... పనికిరాని చవటలై...మళ్లీ మళ్లీ పెయిలైపోతూ తన కొడుకులు.

ఎలా...ఎలా.

ఏంజేయాలి తను.

గంటలు...గంటలు—

గంటలు గడుస్తున్నాయి.

నిద్ర లేదు...మనశ్శాంతి లేదు...నిలకడ లేదు.

ఎదురుగా గూటిలో దీపం గాలిలేక నిటారుగా నిలబడి మండుతోంది.

దీపాల్ని చూస్తుంటే యింకా కళ్ళు మండుతున్నాయి.

ఎప్పుడో వాన బంద్లైపోయింది. ఇంట్లో గాలి ఆడడం లేదు. అటు దొర్లి—యిటు పొర్లి—రాత్రి గడిచిపోతోంది.

రామస్వామి తల రాళ్ళ నిండిన లేక డబ్బాలా బరువుగా తయారైంది.

అసహనంగా లేచి మంచంపై కూర్చు న్నాడు.

ఇంట్లోని చీకటిని గూట్లోని దీపం కాల్చలేక వోడిపోతోంది.

చుట్ట వెలిగించుకున్నాడు.

మళ్లీ జ్ఞాపకాలు...తుంగ ... తుంగ... కొడుకులు....కొడుకులు ... కళ్ళు ఒకటే మంటలు...మంటలు—నీళ్ళు కారుతున్నాయి కళ్లనుండి. ఆలోచన...ఆలోచన.

లేచి అటు ఇటూ తిరిగాడ ఇంటో కిటికీలోనుండి ఎర్రగా కనబడుతోంది. తూర్పు ఆకాశం.

తెల్లవారుతోంది.

ఎర్రగా నూరు దు...ఉరికొస్తున్నాడు కొండల్లోనుంచి...నల్లని కొండల్లోనుంచి

రామస్వామి చటుక్కున చుట్టను నేలపై విసిరి...కాలితో నలిపి—గబ గబా నడచి—"అరే సాంబా, రామూ లేండ్లిరా—అరే సాంబా, రామూ లేండ్లిరా.. అరే లేండ్లిరా..."అని కదిపి లేపి—

ఇద్దరూ ఉలిక్కిపడి లేచి కూర్చు న్నారు నిద్రకళ్లతో.

"పీ పైలైన బాపతి పట్టిపీకెట్టి వ్విరా."

"ఉప్పుయి పెట్టెంల"

"తేపోండ్రి—"

సాంబయ్య లేచి రేకు ట్రంకలోనుంచి కాగితాం కట్టను తెచ్చి యిచ్చాడు తండ్రికి.

రామస్వామి చటుక్కున ఆ కాగితా లను పరపరా చింపేసి...ముక్కలు ముక్కలు చేసి నేలకేసి కొట్టి—"అరే.... పదండిరా నాతోటి. ఇగ యియ్యాల్నుంచి పీకినా పొయే దిక్కు. మీ లెక్కనే పెరిగింది: తుంగ పీకుతురు పొండ్లి." అన్నాడు.

రామూ, సాంబయ్య బిక్కచోయి చూస్తున్నారు తండ్రి దిక్కు.

"చూస్తరేమిరా...పదండి పదండి."

బయటికి నడిచారిద్దరూ.

తను నాగలిని భుజానేసుకుని దున్న పోతులనూ, కర్రునూ కొడుకుల కిచ్చాడు.

నడుస్తున్నారు ముగ్గురూ—

ఎప్పుడో లేచిన పార్వతమ్మ యింట్లో పడి ఉన్న కాగితపు ముక్కలనూ, నడుచు పోతున్న పెనిమిటినీ,పిల్లలనూ మార్చి మార్చి చూస్తూ ఉండిపోయింది.

పొలం చేరాక—

ఏర్పగా పెరిగిన తుంగను పీకేస్తున్న యిద్దరు కొడుకుల వంక శూన్యంగా చూచి నిట్టూర్చాడు రామస్వామి.

'తుంగను [illegible]—'

అనుకున్నాడు.

అతని ఎదురుగా [illegible] తూర్పు దిక్కు ఎర్రగా కనబడుతోంది.

'జీడి గింజలతో క్యాన్సర్ వ్యాధికి చికిత్స'

భారతదేశపుజనాభాలో నూటికి పాంచై మంది దేశీయ వైద్య విధానం మీదనే ఆధారపడి ఉన్నారు. దేశీయ వైద్య విధానాల్లో ఆయుర్వేదం అత్యంత ప్రాచీనమైనది.

ఇప్పటి ఆధునిక వైద్య విధానంలోని శస్త్రచికిత్సల్నీ బహుశా అష్టాంగముల పేరుతో ఆయుర్వేదంలో చెప్పినవే.

ఇప్పుడిప్పుడే ఏలికల ఆధునిక వైద్యంతోపాటు ఆయుర్వేదాన్నిగూడా సమానంగా ప్రోత్సహించడానికి సమాయత్త మవుతున్నారు. ఐతే, ఆయుర్వేద వైద్య విధానంలోని పరిశోధనలుకూడ, ఆధునిక వైద్య పరిశోధకులే చేస్తున్నారు. జర్మనీ, అమెరికా, ఇంగ్లండు మున్నగు దేశాల్లో భారతీయ ప్రాచీన వైద్య విధానాల్లోని మేలకువల్ని గురించి శోధిస్తున్నారంటే, ఆయుర్వేదానికి వారు ఆచార్య పీటం వేస్తున్నట్లే గదా!

'బిళ్ళగన్నేరు' వింకోరోసా మ గురించి ఇప్పుడు పాశ్చాత్య దేశాలో, విస్తృతంగా పరిశోధనలు జరుగుతున్నాయి. బిళ్ళ గన్నేరు పువ్వులో 'పుట్టకురుపు' కాన్సరు) వ్యాధి నిరోధక లక్షణాల్ని కనుక్కోవడం ఇందలి ముఖ్యోద్దేశం. ఆంధ్రదేశంలో కొన్ని వందల ఎకరాల్లో ఈ బిళ్ళగన్నేరు పంట సాగుబడిలో ఉంది.

బిళ్ళగన్నేరు తరువాత ఇప్పుడు 'జీడి గింజల' మీదకు పరిశోధకుల దృష్టి మళ్ళింది.

సంస్కృతంలో జీడిచెట్టుకు, వీర వృక్షం, అరుష్కరం, అగ్నిముఖి, భల్లాతకి అనే పేళ్ళున్నాయి. ఆయుర్వేద గ్రంథాల్లో ఈ వీరవృక్షం ప్రభావాన్ని వర్ణించారు:

అరుష్కరం తీవరకం కషాయం కటుపాకచ ఉషం కృమి జ్వరానా హిమేహబాదాపేర్త నాశనమ్!!

జీడిపండు పగరగాను, కటువిపాకంగా ఉంటుంది. ఉష్ణవీర్యం కలది. క్రిములు, జ్వరం, అనాహం, ప్రమేహం, ఉదావర్తం దీనివల్లనశిస్తుందిఅని 'సుశ్రుత సంహిత'లో చెప్పారు. 'శ్రీ నిత్యనాథ' సిద్ధ విరచితమైన 'రసరత్నాకరం' లోని రసేంద్రఖండం'లో 'విరచండరసం' గురించి తెలుపుతూ,

గుంజా భల్లాతక తైలోభాగ్రం/ సక్కంతా కుచి చూర్ణకం లేహయే దనుపానేన/ సర్వకుష్ఠవినాశకం./

గురివిందలు, జీడిగింజలను వాటి యొక్క తైలంలో నిష్కమెత్తు బావం చాలచూర్ణం అనుపానంగా సేవించితే అన్నికుష్టులు నశించును అని. ఆదేరసేంద్ర ఖండంలో 'అగ్నిముఖతైలం' గురించి, "దగ్ధాతచణకానాంచ తైలం పాతాళ, యంత్రతః . . . గళకుష్ఠప్రణుత్తయే" జీడిగింజలను, మంచిశనగలను కుండలో పాసి, వీల వేసి, 'పాతాళయంత్రం' తో తైలం తీయవలె. దాన్ని 'అగ్నిముఖతైల మంటారు. దానికి పై ద్రవ్యాలను జేర్చి సేవిస్తే గళకుష్ఠు పోతుంది. అని.

క్రిమిసంహారక చర్యలో అగ్నిముఖ తైలం జీడితైలం కీలకపాత్ర వహిస్తుంది. హైద్రాబాద్ జిల్లాలోని, వరిగి, వికారాబాద్,చేవెళ్ళ,తాండూర్ ప్రాంతాల్లో ఈ జీడిగింజల తైలాన్ని బుట్టలు మున్నగు వాటిని చెద పురుగులు ముట్టకుండా ఉండేందుకై పూస్తుంటారు. పల్లె టూళ్ళలో కీళ్ళ బాతానికి, బెణుకులకు,కాలి పగుళ్ళకు, నున్నం పేసేటప్పుడు చేతులు పొక్కినప్పుడు తామర వంటి చర్మవ్యాధులు సోకినప్పుడు జీడితైలంలో చికిత్స చేసు కుంటారు. దానివల్ల ఉపశమనం కలుగు తుంది.

1961లో డాక్టరు ఎస్. ఎస్. ధర్మట్టీ "వాతావరణం, మొక్కలు నీటిలో గల రేడియో ధార్మికశక్తి" ని గూర్చి చేస్తున్న పరిశోధనలను గురించి డా. బి. జి. వాడ్‌తో చర్చించడం జరిగింది. ఆ సందర్భంలోనే డాక్టర్ వాడ్ తన జేబులో ఉన్న 'జీడి గింజలు' తీసిచ్చి వాటిలోని ధార్మిక శక్తిని కనుగొనమని అభ్యర్థించాడు.

వారం రోజుల్లో డాక్టర్ ధర్మట్టీ పరిశోధనలు జరిపి, ఆ జీడిగింజల్లో రేడియో ధార్మికశక్తితోకూడిన 'పొటాషియం కె ఒ" ఆనేది ఉన్నట్లు తెలిపారు. ఆనుకోకుండా జరిగిన ఈ పరిశోధనవల్ల 'భల్లాతక బీజాల్లో' (జీడిగింజల్లో) 'పుట్టకురుపు' నివారించే లక్షణా లున్నట్లు బోధపడింది.

ఆ తర్వాత డాక్టర్ శ్రీమతి రణదివే గారిని ఈ 'అగ్నిముఖతైలాన్ని (జీడి గింజలనూనెను) జంతువులపై ప్రయోగించి పరిశీల్సి కనుగొనమని అర్థించారు.

తొలి ప్రయోగం 1966 వ సంవత్సరంలో మూషికాల మీద జరిపారు. డాక్టర్ శ్రీమతి రణదివే అపిడ సహచరులు1971వ నాటికి జీడిగింజల తైలంలో పుట్టకురుపు నిర్మూలించే శక్తి కలదనే నిర్ధారణకు వచ్చారు.

ట్యూమరు (పుట్టకురుపు వ్యాధికి సంబంధించినట్టి కణితి) కలిగి ఉన్న జంతువులలోకొన్నిటిపై ఈ తైలప్రయోగించేటుకజోవడం వల్ల, అవిరెండు మూడు నెలలకాలంలోనే చనిపోవడంజరిగింది. మిగిలిన వాటిపై ప్రయోగం చేయగా అవి 18 నెలలకాలంపాటు ఆరోగ్యంగాఉన్నాయి. ఆ తరువాత వాటి లయా వ్యాధి సోకిన భాగాల్ని కోసి చూడగా, అక్కడ పుట్టకురుపు చిహ్నాలు కనిపించ లేదు.

1967—68 ప్రాంతాలో డాక్టర్ వాడ్ తొలిసారిగా ప్రచురించిన ఈ పరిశోధనా పత్రంలో, ఆ రోగి నివారణకు జీడిగింజలతో ఔషధం తయారుచేసే విధానాన్నివివరించాడు. జీడిచెట్టు 'అనకార్డియా యాసి' వృక్షి కుటుంబానికి చెందినది కాబట్టి, ఈ మందును 'అనకార్డిన్‌పోర్టే' అనడం జరిగింది. దీని తయారిలో పలుకును మరియు టెంకను (గింజపైని పల్లని భాగం) ఒకటికి రెండు నిష్పత్తిలో ఉపయోగించారు. 15 సంవత్సరాల నుండి జరుగుతున్న ఈ పరిశోధనల్లో ఇంతవరకు ఎలాటి విష పూరిత పరిణామాలు కలుగలేదు. పోగా, ఈ ఔషధంలో పుట కురుపు వ్యాధి నిర్మూలనకు కావలసిన పదార్థాలు పుష్కలంగా ఉన్నాయి. రోగులకు ఉపశమనం కలిగించడమే కాక, వారిలో మామూలు ఆరోగ్య పరిస్థితిని మెరుగు పరచి జీవితాకాలాన్ని పొడిగిస్తుందికూడా. పరిమిత కాలానికి మించి వాడినా రోగికి ఎట్టి పాని కలిగించదు.

రోగం విపరీత దశలో ఉన్నప్పుడు, లేదా రోగి రేడియేషన్ చికిత్సకు తట్టుకో లేనంత బలహీనంగా ఉన్నప్పుడు, ఆర్థికాభివృద్ధి చెందుతున్న దేశాల్లో రోగి శస్త్రచికిత్సకు సుముఖంగా లేనప్పుడు, ఇంచుమించు నెల లేదా రెండు నెలలు కాలంలో ఈ 'అనకార్డిన్ పోర్టే' ఔషధాన్నిఇచ్చారు. ఈచికిత్స పొందిన రోగులల్లో గ్రామ ప్రాంతాలకు చెందిన వారు ఉన్నారు. ఎంత మంది రోగులకీ మందు 20 గ్రాముల నుంచి 40 గ్రాముల దాకా రకరాల మోతాదుల్లో ఇచ్చారు.

1968 నాటికి డాక్టర్ వాడ్ 150 కేసుల్ని పరిశీలించి, ఈ ఫలితాలు ఉత్సాహజనకంగా ఉన్నాయి. చికిత్స పొందిన వారిలో నాల్కల మీద, పెదవుల మీద, బుగ్గలమీద, గళ గ్రంథుల లోని కాక శరీరంలోని పలు భాగాలలో వ్యాధి సోకిన వారున్నారు.

పై అన్నికేసుల్లోని ఫలితాల్ని చూడగా, రోగులకు ఉపశమనం, బాధాకరమైన లక్షణాలు తగ్గుముఖమో లేదా పూర్తిగా నయం కావడమోకాక, వారు పునర్జీవితకాలాన్ని పెంచుకునేవిగా ఉన్నాయి. రోగుల్లో కొందరు బరువెక్కారు. మరి కొందరిలో ఆకలి, నిద్రలేమితనాలు లగ్గి మామూలు ఆరోగ్యవంతులని అక్షరాల్నిపాడ గలిగారు.

బి. శ్రీ రామ్‌రెడ్డి

డాక్టర్ వాడ్ అభిమతానుసారంగా, రోగిలో, ఆ తర్వాత రోగియొక్క పరిస్థితి పరిసరాలను బట్టికూడ కోలుకోవడం ఆధారపడి ఉంటుంది. ఒకటి రెండు వారాల లోపు చికిత్స చేయించుకున్న రోగులలో ఈ మందు ఎలాటి గుణం చూపించదు. అనస్యాకరమైన లేదా విష పూరితమైన పరిణామాలుకూడా ఎట్టి పరిస్థితుల్లోనూ కలుగవు.

ఈ మధ్యనే డాక్టర్ వాడ్ పర్యవేక్షణలో బొంబాయికి చెందిన ఒక సంస్థల కంపెనీవారు జీడిగింజలతో 'జామ్' లాటి పదార్థాన్ని ఉత్పత్తి చేస్తూ 'అనకార్డిన్ పర్టే' పేరుతో ఆయుర్వేదౌషధంగా విక్రయం చేస్తున్నారు. 4 నుండి 6 టి స్పూన్ల జామ్, 20 నుండి 40 గ్రాముల పొడులకు సమానం. ఈ బీజతైలాన్ని సూదిమందుగా కూడా వాడవచ్చును.

వారఫలాలు

6-11-77 నుండి
12-11-77 వరకు

మేషం: వారం పూర్వార్ధంలో మీ కార్యాలు మెల్లమెల్లగా అనుకూలిస్తాయి. వ్యవహార చికాకులున్నా ప్రత్యక్షహాని ఉండదు. వృత్తి వ్యాపారాలలో సాధారణ స్థితి. రెండవ భాగంలో వ్యయాలు. ప్రతి పనిలోను తొందరలు. నిలకడలేని వృత్తి వ్యవహారాలు, కుటుంబ ఆరోగ్యాది సమస్యలలో చికాకు. అగ్ని ఆయుధాలకు దూరంగా ఉండండి.

వృషభం: వారం పూర్వార్ధంలో ప్రతిపనిలో ఆలస్యం, ఆటంకాలు. వృత్తి ఉద్యోగాలలో అధిక శ్రమ. బంధు మిత్రుల సమస్యలు, కుటుంబ సమస్యలు. అయితే వీటిని మీరు లక్ష్యం చెయ్యరు. ముందడుగు వేస్తారు. ఆ ధైర్యమే రెండవ భాగంలో పెట్టని కోట అవుతుంది. శత్రు రోగ ఋణాల ప్రభావం హాయిమవుతుంది. వ్యవహారాలు సుకూల్యం. వృత్తి ఉద్యోగాలలో అభివృద్ధి. కీర్తి వ్యాప్తి.

మిథునం: వారం ప్రారంభంలో గాని చివరలో గాని ముఖ్య కార్యాలు చేపడితే అనుకూల్యం. కొరవ తిరోగమనం పడడం మీ వంతు. మధ్య భాగంలో బంధుమిత్రుల సహకారము. ఇంట బయట సమస్యలధికం. వృథా ఆలోచనలు. నిలకడ లేని వృత్తి వ్యవహారాలలో పరమతం. వైజ్ఞానిక ఆధ్యాత్మిక రంగాలలో ఆసక్తివృద్ధి. పోర్పు మంచిది.

కర్కాటకం: కుటుంబ ఆర్థిక ఆరోగ్యాది సమస్యలు భారంగా తోస్తాయి. వృత్తి ఉద్యోగాలలో సహచరులతో అభిప్రాయ భేదాలు విశ్రాంతి లేని కార్యక్రమాలు. బంధు మిత్రుల బాధ్యతలు పైన వేసికొంటారు. నిద్రాపరాలు వేళకు అవుతవు. స్థిరాస్తి వ్యవహారాలలో మొండితనం మంచిది కాదు. రాజీ మార్గం మంచిది. ఆహారవిహారాలు జాగ్రత్త, అగ్ని ఆయుధాలు మొదలయిన వాటికి దూరంగా ఉండండి.

సింహం: వారం పూర్వార్ధంలో నిరాశా నిస్పృహలు అలసత్వం. ఆరోగ్యం బాగుండదు. ధన వ్యయం. కుటుంబ సమస్యల చికాకు. మాటలలో నిలకడ ఉండదు. సహచరులతో బయట వారితో అభిప్రాయ భేదాలు. వారం రెండవ భాగంలో పనులు నెరవేరుతాయి. వ్యవహారాలు పరిష్కారం అవకాశాలు. వృత్తి ఉద్యోగాలలో తగినంత ప్రోత్సాహం సంఘంలో పలుకుబడి అధికారుల ఆదరణ.

కన్య: వారం ప్రారంభంలో ప్రయాణ సూచన.బుణభారం తగ్గడానికి,వైద్యానికిధన వ్యయం. త్రిప్పటి గల వ్యవహారాలు. వారం మధ్యలో ఆలోచనల నిలకడ లేకపోవడం.ఆరోగ్యం బాగుండదు. ఆర్థిక సంబంధ లావాదేవీలలో జాగ్రత్త. వారం చివరి భాగంలో వాహన సౌఖ్యం. వాగ్వాదాలు వద్దు. తరచు కుటుంబ సమస్యలు, క్షేత్రబాధలు. వృత్తిలో క్రమానంతర పరిణామం.

తుల: ప్రారంభంలో వృత్తి వ్యాపారాల్లో లాభం. ప్రయత్నాలకు సత్ఫలితాలు,స్థిరాస్తి విషయాల్లో సంతృప్తి. వారం మధ్యలో ప్రయాణ సూచనలు. ఏది తలపెట్టినా ఆటంకాలే. త్రిప్పటి. ఆరోగ్య లోపం. వారం చివర అగ్ని ఆయుధాలు మొదలైన వాటికి దూరంగా ఉండడం, ప్రయాణాలలో జాగ్రత్త మంచిది. వ్యసనాలపై ఆసక్తి. తీరికలేని కార్యాలు. అనుకూలత సంభవం. ఆవేశాలు వద్దు.

వృశ్చికం: పూర్వార్ధంలో గ్రహసంకూలత కొంత. పరిష్కారాలకు అనుకూలం. వృత్తి వ్యాపారాలలో ఒక్కసారిగా ఫలితం చేతి కందకపోయినా దవదఫాలుగా సొమ్ము అందుతూ ఉంటుంది. వారం రెండవ భాగంలో అన్ని రంగాలలోను వ్యయ ప్రయాసలు. స్థాన చలన సూచనలు. వృత్తిలో శ్రమ. ప్రయాణాలు వద్దు. వాహనాలు, అగ్ని, ఆయుధాలు వద్దు, గొడవ వద్దు జాగ్రత్త.

ధనుస్సు: వారం మొదటి భాగంలో ప్రతి పనికీ ఆటంకాలు. నిరాశా నిస్పృహా. వృత్తి ఉద్యోగాలలో అధికారులతో అభిప్రాయభేదాలు. వ్రాతకోతలలో పొరపాట్లు దొర్కకుండా జాగ్రత్త మంచిది. వారం ద్వితీయార్ధ భాగంలో వృత్తి ఉద్యోగాలలో తొందరలున్నా ప్రోత్సాహం, అభివృద్ధి. రాజీ పద్